క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు



ఐనవోలు : బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్‌లో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం శంకర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

బాధ్యతలు చేపట్టిన హరికృష్ణ



కమలాపూర్ : ఇన్‌స్పెక్టర్‌గా ఇ.హరికృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన బి.సంజీవ్‌ను కేయూసీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేయగా ఆయన స్థానంలో హైదరాబాద్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో విధులు నిర్వహిస్తున్న హరికృష్ణకు స్థానచలనం కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హరికృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..



నర్సంపేట రూరల్ : గ్రామీణ యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని డీఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దాసరి రాజిరెడ్డి తెలిపారు. ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని కమ్మపల్లి, చంద్రయ్యపల్లి, బాంజీపేట గ్రామాలకు చెందిన క్రీడాకారులకు శుక్రవారం ఆయన క్రికెట్ కిట్లు అందజేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మండలంలోని దాసరిపల్లికి చెందిన దాసరి సాంబరెడ్డి జ్ఞాపకార్థం ట్రస్టు ఆధ్వర్యంలో తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని సూచించారు.
నల్లబెల్లి : మండల కేంద్రంలో క్రీడాకారులకు డీఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు అందజేశారు. అనంతరం ట్రస్టు వ్యవస్థాపకుడు రాజిరెడ్డి మాట్లాడారు. ట్రస్ట్ సేవలను యువత వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బుడిగొండ భిక్షపతి, అజ్మీర సురేశ్, గుమ్మడి వేణు, మామిండ్ల గోపి, మేడిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామ శివారులోని ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆకేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి పోతాయని చెప్పారు.

నగదు అందజేత

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేటలో నిర్వహించిన శ్రీకంఠ మహేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా శ్రీకంఠమహేశ్వరస్వామి, సురమాంబ దేవి దేవతల విగ్రహాల కోసం గ్రామానికి చెందిన మేడి రజిని–వెంకటేశ్వర్లు గౌడ్, మేడి ఉపేంద్రమ్మ–సాయిలు గౌడ్ శుక్రవారం రూ.75 వేలు అందించారు. కార్యక్రమంలో కుల పెద్ద మేడి ప్రభాకర్, గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ అధ్యక్షుడు బండి రమేశ్, నాయకులు బుర్ర సుదర్శన్, బుడిగె వెంకటేశ్వర్లు, ఏకాంబరం, శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థుల వికాసమే ధ్యేయం

నర్సంపేట : విద్యార్థుల వికాసమే ధ్యేయంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని మదర్స్‌ల్యాండ్ స్కూల్ కరస్పాండెంట్ రమేశ్ తెలిపారు. ఆ స్కూల్‌లో 8, 9వ తరగతుల విద్యార్థులకు వికాస తరంగిణి నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజ్ఞ, సంస్కార వికాస్‌పై అవగాహన కల్పించి క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రజ్ఞ కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రశ్నలు అడిగారు. రంగనాథస్వామి మార్కుల జాబితాలో ఉండగా యువ వికాస్ రాజశేఖర్, ఆర్థిక బాధ్యులు శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ రమేశ్, శ్రీనివాస్‌రావు, కిరణ్ బహుమతితోపాటు ఆధ్యాత్మిక గ్రంథాలు అందజేశారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. ఈనెల 10న వికాస తరంగిణి ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఉన్నత గ్రేడ్ కోసం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. రంగనాథస్వామి విద్యార్థులచే జైశ్రీరామ్ భజన చేయించారు. విద్యార్థుల్లో భక్తిభావం పెంచేలా రెండ్రోజులపాటు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఎల్కతుర్తి : శివలింగానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి ప్రభాకర్‌గౌడ్



నడికూడ : పూజలు చేస్తున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి



శాయంపేట : మార్కండేయ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

- కనులపండువగా శివపార్వతుల కల్యాణం
- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- పూజలు నిర్వహించిన ప్రముఖులు

ఎల్కతుర్తి : మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శుక్రవారం భీమదేవరలపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో వైభవంగా జరిగాయి. ప్రజలు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని సూరారం గ్రామ శివారులోని సింగరాయ విశ్వేశ్వరాలయంలో, ఎల్కతుర్తి శివాలయంలో శివపార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ దంపతులు, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్–రమా దంపతులు ఆది దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కనులారా తిలకించారు. పూజారులు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సింగరాయ విశ్వేశ్వరాలయంలో శనివారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమం జరగనుంది. ఎల్కతుర్తి శివాలయంలో స్వామివారికి అన్నపూజ నిర్వహించి ఆదిదంపతులను శోభయాత్రం నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు రవిశర్మ, మణిశర్మ, రోహిత్‌శర్మ, సిద్ధాంతి గణేష్ పాల్గొన్నారు.

మంత్రి ప్రత్యేక పూజలు

భీమదేవరపల్లి మండలం వంగర, ముత్తారం గ్రామంలోని త్రికుటేశ్వరాలయంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి పాలభిషేకం, అభిషేకం నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించారు. నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలని ఉండాలని వేడుకున్నారు. మాజీ ఎమ్మెల్యే అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌గుప్తా, అశోక్‌ముఖర్జీ, వెంకట్‌నారాయణ, తిరుపతి, ప్రకాశ్, స్వరూప, రవి, రాజు, మహేష్, శంకర్, సురేష్, కొమురయ్య ఉన్నారు.

దామెరలో..



ఆత్మకూరు: స్వామివారికి మొక్కుతున్న బాలురు

దామెర: మండల కేంద్రంలోని దామెశ్వరాయలంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన యాదవ పూజారులు పట్నం వేశారు. సాయంత్రం శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. శివంట్రస్ట్ చైర్మన్ రమణారెడ్డి, సభ్యులు అనిల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సత్యవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ కృపాకర్‌రెడ్డి, మాజీసర్పంచ్ శ్రీరాంరెడ్డి, నాయకులు శంకర్, కుమార్, కొమురయ్య పాల్గొన్నారు. అలాగే ఊరుగొండ రామలింగేశ్వరస్వామి ఆలయంలో, ల్యాదెళ్ల భోగేశ్వరాలయం, ముస్త్యాలపల్లి, ఒగ్లాపూర్ శివాలయాల్లో భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు.

ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్ : మండల కేంద్రంలోని దండేశుని ఆలయం, శివాలయంతోపాటు ముప్పారం శివారులోని శ్రీముఖ్యనాథస్వామి ఆలయం, క్యాతంపల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పరమశివుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.

శాయంపేటలో..

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీశివమార్కండేయ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు శ్రీమత్స్యగిరిస్వామి, పెద్దకోడెపాకలోని రాజరాజేశ్వర స్వామి, తహరాపూర్ రామాలయం, శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయాల అర్చకులు మార్త రాజ్‌కుమార్, ఆరుట్ల కృష్ణమాచార్యులు, అనుదీప్‌శర్మ మంత్రోచ్ఛరణల నడుమ రాత్రి 8గంటలకు శివపార్వతుల కల్యాణం, రాత్రి 12గంటలకు లింగోద్భవ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సూర్యప్రకాశ్, సామల భిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.



వేలేరు : స్వామివారికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

నడికూడలో..

నడికూడ : మండలంలోని రాయపర్తి, నార్లపూర్ గ్రామాల్లోని శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వరికోల్ గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో శివాజీ విగ్రహ భూమి పూజ నిర్వహించారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : కమలాపూర్, ఉప్పల్, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల, గూడూరు, కానిపర్తి, శంభునిపల్లి, వంగపల్లి, మర్రిపల్లిగూడెంతో పాటు వివిధ గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శివపార్వతుల కల్యాణం, అభిషేకాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో తెల్లవారుజాము వరకు జాగారణం చేశారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : మండల కేంద్రంలోని మహాదేవపంచకూట శివాలయంతో పాటు కటాక్షపూర్, పెంచికలపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయం, పెద్దాపూర్ మినీ రామప్ప ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

వేలేరులో..

వేలేరు : మండలంలోని గట్టు మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కడియం శ్రీహరి పట్టు వస్త్రాలు సమర్పించారు. గ్రామపంచాయతీ తరుపున ప్రత్యేకాధిరిణి శ్రీవాణీ పవిత్ర దంపతులు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో గట్టు మల్లన్న ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కాగా ఆలయానికి ఉదయం నుంచే భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని బోనాలు, పట్నాలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సమ్మిరెడ్డి, జెడ్పీటీసీ సరితారెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ పల్లా ప్రమోద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ : పూజలు చేస్తున్న ప్రణవ్



వేలేరు : మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి



వేలేరు : కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం



ధర్మసాగర్ : బారులుదీరిన భక్తులు

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

ఐనవోలు : మహాశివరాత్రి సందర్భంగా ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో జరుగుతున్న జాతర బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు అధికారులు స్టాళ్లు ఏర్పాటు చేసి హెచ్‌ఐవీ ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించారు. డీఎంహెచ్‌ఓ, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ సహాయ సహకారంతో మారి వరంగల్, వైఆర్‌జీ, లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంజీఎం ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్ హెచ్‌ఐవీ టెస్టులు చేశారు. కళారంజని సందీప్ కళాబృందం ద్వారా జాతరలో హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. డీఏపీసీయూ నుంచి రామకృష్ణ, డీఐఎస్ కమలాకర్, రమేష్, మారి ప్రాజెక్టు మేనేజర్ విజయ్‌మోహన్, లింక్ వర్కర్ స్కీం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఎల్కతుర్తి /ఆత్మకూరు / నడికూడ / ధర్మసాగర్ / కమలాపూర్ /దామెర : నడికూడ మండల కేంద్రంతోపాటు రాయపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో సబ్‌స్టేషన్ల మరమ్మతులో భాగంగా ఉదయం 7.30 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏఈ విశ్వప్రసాద్ తెలిపారు. అలాగే ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామంలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ కుమారస్వామి పేర్కొన్నారు. అదే విధంగా కమలాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతులో భాగంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమలాపూర్, గూడూరు, వంగపల్లి, దేశరాజుపల్లి గ్రామాల్లోని వ్యవసాయ ఫీడర్లతో పాటు ఆయా గ్రామాల్లోని నివాస గృహాలకు అందించే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు. అలాగే దామెర సబ్ స్టేషన్‌లో నెలవారి మరమ్మతులు నిర్వహించనున్నట్లు ఏఈ గుర్రం రమేష్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దామెర, ల్యాదెళ్ల, వెంకటాపూర్, సింగరాజుపల్లి, ఒగ్లాపూర్, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి, దమ్మన్నపేట్ గ్రామాల్లో అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు. గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే ఎల్కతుర్తి మండల కేంద్రంతోపాటు దామెర, చింతలపల్లి, ఇందిరానగర్, గోపాల్‌పూర్, సూరారం, బావుపేట గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు గుడెప్పాడ్, తిరుమలగిరి, కొత్తగట్టు, మల్కపేట, కామారంలో ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవికుమార్ తెలిపారు.

ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

పరకాల : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించకుండా కేవలం పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. మహాశివరాత్రి సంధర్భంగా పట్టణంలోని శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయంలో ఆయన సతిమణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరుతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ నాయకులను పార్టీ మారాలని ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు పార్టీ మారిన వారితో బీఆర్‌ఎస్‌కు జరిగే నష్టమేమి లేదన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏలాంటి సమస్య, ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. రైతులకు రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమ చేయకపోవడం చూస్తుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ దుస్థితి ఏంత అధ్వానంగా ఉందో అర్థమవుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సారంగపాణి, కౌన్సిలర్లు రజని, సుజాత, మొగిళి, సంపత్, నాయకులు రమణారెడ్డి, విజేందర్‌రావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయిలో స్థిరపడాలి



స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు

దామెర : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని డిస్నీల్యాండ్ టెక్నో పాఠశాల ముఖ్య సలహాదారులు మల్లయ్య, సదయ్య, లక్ష్మీనివాసం సూచించారు. మండలంలోని ఒగ్లాపూర్ డిస్నీల్యాండ్ టెక్నో పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్లు రాకేష్‌భాను, దినేష్‌చందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయవాది రాజమౌళి

పరకాల : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పరకాల తాలుకా న్యాయసేవాధికర సంస్థ సభ్యుడు ఓంటేరు రాజమౌళి సూచించారు. మల్లక్కపేట బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకులంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో నేరాల నియంత్రణకు చట్టాలపై అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. అందుకు విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు సమాజంపై అవగాహన కల్పించే అంశాలను వివరించాలన్నారు. చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభరాణి, గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



దామెర : వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు



శాయంపేట : గురుకుల పాఠశాలలో వేడుకలు..



ఐనవోలు : మహిళలను సత్కరిస్తున్న ప్రతినిధులు

దామెర : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ సువర్ణ అన్నారు. మండల కేంద్రం సమీపంలోని ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలన్నారు. మహిళల ఆలోచనలకు, నిర్ణయాలకు గౌరవం ఇచ్చినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళలు ఎక్కువశాతం అండాశయ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచనలు పాటించాలని వెల్లడించారు. మార్చి 31 వరకు మహిళలకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అవినాష్, డాక్టర్ సర్వానుభవ, డాక్టర్ ఎస్. పావని, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వాతి, వాగ్దేవి ఫార్మసీ, కేర్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఐనవోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పీహెచ్‌సీలో పనిచేసే మహిళలను సేవాభారతి స్వచ్ఛందసేవా సంస్థ ప్రతినిధులు శుక్రవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహిళల సేవలను సేవాభారతి సభ్యులు తండా అశోక్, అమరవాది చేరాలు కొనియాడారు. పీహెచ్‌సీ ఉద్యోగ సిబ్బంది సునంద, మారమ్మ, రజిత, అనిత, మంజుల, జ్యోతి, అనూష, పద్మ, కోమల, కవిత, అరుణ, సేవాసంస్థ ప్రతినిధులు గడ్డం మురళి, చింత ఏలియా తదితరులు ఉన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో, సీఎస్ఐ చర్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిణిదేవిని మహిళా ఉపాధ్యాయురాళ్లు ఘనంగా సన్మానించారు. సీఎస్ఐ చర్చిలో కేరళ నుంచి రెవరెండ్ జాకబ్ దానియల్, రెవరెండ్ ప్రతీష్, రెవరెండ్ సామ్ జార్జ్, స్థానిక సంఘ కాపరి పాస్టర్ అనిల్‌కుమార్, ప్రవళిక, మిషన్ ఉమేన్స్ సెక్రటరీ జ్యోష్న, డసీసీ సభ్యురాలు మణిమాల, సంఘ పెద్దలు బాబు, మోహన్, మహిళలు కేక్ కట్‌చేసి సంబురాలు జరిపారు. ఉపాధ్యాయులు వసంత, త్రివేణి, ఫరీదా, లలిత, స్వప్న, రజిని, అనూష, అమృత, మమత, శ్రీలత, రేణుక, సుమలత, శ్రీజ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



శాయంపేట : చర్చిలో కేక్ కట్‌చేస్తున్న మహిళలు

ఎండుతున్న వరిపొలాలు



నడికూడ : సాగునీరు లేక వరిపొలాలు ఎండుతున్నాయి. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని మండల రైతులు కోరుతున్నారు. వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించిన ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని కోరారు.